నవంబర్ 5, 2002

ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్సం. 40 (నవంబర్ 5, 2002)

భారతీయ రిజర్వు బ్యాంకు

విదేశీ మారక నియంత్రణ శాఖ

కేంద్ర కార్యాలయం, ముంబాయి 400 001

ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.40

విదేశీ మారకంలో అధికృత డీలర్లందరికీ

మహాశయా,

**ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ ల) కు/భారత సంతతి వ్యక్తుల (పిఐఒల) కు అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల జారీ**

అధికృత డీలర్లు అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల (ఐసిసిల) లకు సంబంధించిన జూన్ 7, 2002 నాటి ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.53 ను గమనించమని కోరడమైంది.

2. ఐసిసిల వినియోగానికి సంబంధించిన ఛార్జీలను సంబంధిత ఎన్ఆర్ఐ లు/పిఐఒలు, తమ ప్రవాస విదేశీ (ఎన్ఆర్ఇ) ఖాతాలలో/విదేశీ కరెన్సీ ప్రవాస (ఎఫ్సిఎన్ఆర్) ఖాతాలలో నిల్వల నుంచి లేదా ఇన్వార్డ్ రెమిటెన్స్ల నుంచి పరిష్కరించవలసి ఉంటుందనే షరతులకు లోబడి రిజర్వు బ్యాంకు నుంచి ముందస్తు ఆమోదం లేకుండా, ఎన్ఆర్ఐ లకు/పిఐఒ లకు అధికృత డీలర్లు ఐసిసి లను జారీ చేయవచ్చునని స్పష్టం చేయడమైంది.

3. అధికృత డీలర్లు, ఈ సర్క్యులర్లోని అంశాలను తమకు సంబంధించిన విభాగాల దృష్టికి తీసుకువెళ్లాలి.

4. ఈ సర్క్యులర్ లోని ఆదేశాలను విదేశీ మారకం నియంత్రణ చట్టం 1999 (42 ఆఫ్ 1999) సెక్షన్ 10(4), సెక్షన్ 11(1) పరిధిలో జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్